

పలమనేరు పులి అమరనాథరెడ్డి

'యువగళం' యాత్రలో నారా లోకేష్

- టిడిపిలోకి పెద్దసంఖ్యలో వలసలు
- పట్టుపరిశ్రమను ఆదుకుంటాం





పలమనేరు యాత్రలో మాట్లాడుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి - పలమనేరు : 'నెల్లూరు నుంచే జగన్ పతనం ప్రారంభం' పలమనేరు పులి అమరనాథరెడ్డిని గెలిపించుకోవాలని యువనేత నారా లోకేష్ అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఏడో రోజు పలమనేరు రూరల్ రామాపురం ఎంఎస్ ఆస్పత్రి నుంచి గురువారం ఉదయం ఏడు గంటలకు సాగింది. మధ్యాహ్నం 1.30 నుంచి 2.15 వరకూ పలమనేరు బస్టాండ్ సమీపంలోని టవర్‌క్లాక్ ముందు జాతీయ రహదారిపై బహిరంగసభను నిర్వహించారు.

నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో యుద్ధం మొదలయ్యిందని, జగన్ పతనం నెల్లూరు నుంచి ప్రారంభమయ్యిందన్నారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో అందరినీ ఉద్ధరిస్తానని నమ్మించారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు 45 ఏళ్లకే పెన్షన్లు అంటే మురిసిపోయారన్నారు. మూడున్నరేళ్లలో ఒక్క కంపెనీ కూడా జగన్మోహన్‌రెడ్డి తేలేదన్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ మూడో స్థానంలో ఉందన్నారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి బినామీ పలమనేరుఎంఎల్‌ఎ వెంకటేగౌడ అన్నారు. పెద్దిరెడ్డికి మరోపేరు వీరప్పన్ అన్నారు. పలమనేరు పులి ఎన్.అమరనాథ్‌రెడ్డి అన్నారు. పలమనేరు అభివృద్ధికి అమరనాథరెడ్డి 650 కోట్లతో పనులు ప్రారంభిస్తే వైసిపి వచ్చాక నిలుపుదల చేసిందన్నారు. జీవో నంబర్ 1 తెచ్చి నన్ను ఆపాలని చూశాడని, ఆ జీవోను ఎక్కడ పెట్టుకుంటారో పెట్టుకోండని చెప్పానని, యువగళం ఆగదు, వారాహీ ఆగదని అన్నారు. బైరెడ్డిపల్లిలో వైసీపీ గూండాలు ఫ్లెక్సీలు చింపారని, అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తానన్నారు.

వేలాదిగా తరలొచ్చిన జనం

పలమనేరు పట్టణంలో లోకేష్ పాదయాత్రకు వేలాదిగా జనం తరలివచ్చారు. ప్రధాన రహదారి పసుపుమయమయ్యింది. అభిమానులు పూలవర్షం కురిపించారు. సీనియర్ నాయకుల దగ్గర నారా లోకేష్ ఆశీర్వాదం తీసుకున్నారు. చరణ్ డాబా ప్రాంతంలో ఎంఎస్‌ఎంఇ యూనియన్ ప్రతినిధులు లోకేష్‌ను కలిసారు. గత ప్రభుత్వం ఎంఎస్‌ఎంఈ పరిశ్రమల స్థాపనకు స్క్వేర్ మీటర్ రూ.939 కు ఇస్తే ఇప్పుడు వైసిపి ప్రభుత్వం ల్యాండ్ రివైజ్డ్ కాస్ట్ పేరుతో అదనంగా రూ.383 వసూలు చేస్తోందన్నారు. కొత్త విధానం వల్ల 33 ఏళ్లకే లీజు ఇవ్వడం వల్ల బ్యాంకు లోన్లు ఇవ్వడం లేదన్నారు. పాత ఒఆర్ఎస్ స్కీంను పునరుద్ధరించాలని కోరారు. పలమనేరు ఇండస్ట్రియల్ పార్కులో మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. లోకేష్ మాట్లాడుతూ చిన్న మధ్యతరగతి పరిశ్రమలను వైసిపి ప్రభుత్వం చంపేసిందని, కరోనా కంటే జగన్ వైరస్ ప్రమాదమన్నారు. ఉద్యోగాలు లేక యువత ఇతర రాష్ట్రాలకు తరలిపోతోందన్నారు. దాదాపు 30వేల కుటుంబాలకు పట్టు పరిశ్రమ జీవనోపాధి కల్పిస్తోందని, పట్టు రైతులకు ఇచ్చిన ప్రోత్సాహకాలన్నీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిలిపేసిందన్నారు. రాయితీలు, సబ్సిడీలు ఇవ్వడం లేదన్నారు.

ఆర్యవైశ్య సామాజికవర్గం ప్రతినిధులతో సమావేశమైన నారా లోకేష్ వైసిపి నాయకుల వేధింపులతో ఆర్యవైశ్యులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. వ్యాపారాలు ప్రశాంతంగా చేసుకోలేని స్థితి ఉందని, 'జె' ట్యాక్స్ కట్టలేక వ్యాపారాలు వదులుకుంటున్నారన్నారు. టిడిపి హయాంలో ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, 30 కోట్ల నిధులను ఇచ్చామన్నారు. కన్యకా పరమేశ్వరి ఆలయాలను ధ్వంసం చేస్తున్నారన్నారు. ఆర్యవైశ్యులను ఆర్థికంగానూ, రాజకీయంగానూ ఎదిగేందుకు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రోత్సహిస్తుందన్నారు. రామాపురం ఎమ్మెస్ ఆస్పత్రి క్యాంప్‌సైట్ వద్ద గురువారం పలువురు టిడిపిలో చేరారు. పలమనేరు పెద్దమసీదు వీధిలో 20 ముస్లీం కుటుంబాల వారు చాంద్‌భాయ్, షికీల్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. మొరం మాజీ సర్పంచి పి.విశ్వనాథ్‌రెడ్డి, ఆయన కుమారుడు శ్రీనాథ్‌రెడ్డి టిడిపిలో చేరారు.



పట్టు రైతులతో మాట్లాడుతూ..

న్యాయవాదులకు ఇళ్లపట్టాలిస్తాం



వినతులను ఇస్తున్న న్యాయవాదులు

పాదయాత్రలో లోకేష్‌ను న్యాయవాదులు కలిసారు. సొంతస్థలం కేటాయించానని చెప్పారని, అయితే ఎవరికీ తెలియకుండా స్థానిక ఎంఎల్‌ఎ అమ్ముకున్నాడని న్యాయవాదులు వాపోయారు. అధికారంలోకి రాగానే న్యాయవాదులకు ఇళ్లపట్టాలు అంశాన్ని మ్యానిఫెస్టోలో పెడతామన్నారు. పలమనేరులో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేస్తామన్నారు. మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, పులివర్తి నాని, మాజీ మార్కెట్ ఛైర్మన్ గాలి రామచంద్రనాయుడు, వికోట మండల కన్వీనర్ రంగనాథ్, బైరెడ్డిపల్లి కన్వీనర్ కిషోర్ గౌడ, గంగవరం మండలాధ్యక్షులు సోమశేఖర్‌గౌడ్, పలమనేరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బలరాకుట్టి, గిరిబాబు, నాగరాజు రెడ్డి, గణేష్, బ్రహ్మయ్య, గిరిధర్ గోపాల్ పాల్గొన్నారు.

నారా లోకేష్‌కు ఘన స్వాగతం

బంగారుపాళ్యం: తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ మండల సరిహద్దు దొరచెరువు వద్ద నుండి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మొగిలి గ్రామంలో రాత్రి బసకు ఏర్పాటు చేసిన విడిదిలో విశ్రాంతి తీసుకునే దానికి వెళ్లారు. మండల తెలుగుదేశం అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ జయచంద్ర నాయుడు, వెంకటేశ్వర చౌదరి, లతా ఎన్నారై విక్రమ్, నాయకులు ధరణి, శ్రీనివాసులు, ఎంపిటిసి మీనాకుమారి పాల్గొన్నారు.

వెదురుకుప్పం: పలమనేరు నియోజకవర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో వెదురుకుప్పం నాయకులు మోహన్ మురళీ, కృష్ణమూర్తి నాయుడు, తలరి రెడ్డప్ప, అశోక్ పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బంగారుపాళ్యం మండలంలోని మొగిలి నుంచి పాదయాత్రను ప్రారంభించి బంగారుపాళ్యం మండలంలోని గ్రామాల్లో పర్యటిస్తారు.



బంగారుపాళ్యంలో స్వాగతం పలుకుతున్న నాయకులు

విద్యాసామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ ఎం. హరినారాయణన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: విద్యార్థుల్లో విద్యా సామర్థ్యంకు సంబంధించి నిర్వహిస్తున్న సమ్మేటివ్ అసెస్మెంట్ ఫలితాలపై మండల విద్యాశాఖ అధికారులు విశ్లేషణ చేయాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు, సమగ్రశిక్షా ఏసి పి.వెంకట రమణారెడ్డిలతో కలసి మండల విద్యాశాఖ అధికారులు, ఏపిఎంలతో సమ్మేటివ్ అసెస్మెంట్, బడి బయటి పిల్లలను పాఠశాలలో చేర్పించే అంశం, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు, బయోమెట్రిక్ అటెండెన్స్, మధ్యాహ్న భోజనం తనిఖీ, ఇతర సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతని ఇస్తున్నదని, ఇంతటి ప్రాధాన్యత అంశంకు సంబంధించి విద్యాశాఖాధికారులు, ఎపిఎంలు ప్రత్యేకశ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు. విద్యార్థులలో విద్యాసామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దష్టి సారించాలని తెలిపారు. సమ్మేటివ్ అసెస్మెంట్ ఫలితాలలో 6 నుంచి 9వ తరగతి వరకు వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక దష్టిపెట్టి వారు మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవసరమైన తర్ఫీదుతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ పెట్టి ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. ఎంఈవోలు పాఠశాలను తనిఖీ చేసిన సమయంలో జగనన్న గోరుముద్ద నాణ్యత, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, 8వ తరగతి విద్యార్థులు ట్యాబుల వినియోగం ప్రక్రియ, పిల్లల విద్యా సామర్థ్యాలు తదితర అంశాలను కచ్చితంగా పరిశీలించాలని ఆదేశించారు. ఏపీఎంలు సుస్థిర అభివద్ధి లక్ష్యాలసాధనపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని ఇందుకు సంబంధించిన యాప్‌లో వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మండలాల అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని తెలిపారు. దీనితో పాటు జగనన్న గోరుముద్ద పథకం కింద విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనంను అందించేలా, విద్యార్థులు పాఠశాలలోనే భోజనం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తెచ్చుకొని తినడం జరుగుతున్నదని అలా కాకుండా రుచికరంగా జగనన్న గోరుముద్దను విద్యార్థులకు అందించాలని ఎంఈఓలను ఆదేశించారు. వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీస్, ఏఎన్ఎంలు విధిగా పాఠశాలలను తనిఖీ చేయాలని ఇందులో భాగంగా జగనన్న గోరుముద్ద నాణ్యత తనిఖీ, టాయిలెట్స్ శుభ్రత, మౌలిక వసతులు తదితరాంశాలను పరిశీలించాలని తెలిపారు. ప్రతినెలా 5వ తేదీలోపు ఏపీఎంలు, ఎంఈఓలు వారి టూర్‌డైరీని జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేయాలని అన్నారు. బడిబయటి పిల్లలు పాఠశాలకు వచ్చేలా సమన్వయంతో పనిచేయాలని, ఎంపిడిఓలు మండలస్థాయిలో, వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో విద్యాశాఖ అధికారులు సమన్వయం చేసుకుని కలిసి పనిచేయాలని సూచించారు. బయోమెట్రిక్ హాజరుకు సంబంధించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఆదేశించారు.




విద్యాశాఖ అధికారితో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ హరినారాయణన్

నేడు విద్యా దీవెన పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న విదేశీ విద్యా దీవెన పథకానికి ఎంపికైన వారికి ఇచ్చే సహాయంను ఈనెల 3వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి జయలక్ష్మి, ఆ శాఖ డైరెక్టర్ హర్షవర్ధన్ తెలిపారు. గురువారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి జయలక్ష్మి, ఆశాఖ డైరెక్టర్ హర్షవర్ధన్ సంయుక్తంగా వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ పథకానికి సంబంధించి అర్హులైన విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా సహాయం ఇవ్వబడుతుందని అన్నారు. ఇప్పటికే విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని, ఆ విద్యార్థులకు ఎంపికైన కళాశాలకు సంబంధించి వారి ఫీజులో మొత్తం 50శాతం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి సంబంధించి జిల్లా నుంచి ముగ్గురు ఎంపిక కావడం జరిగిందని, అందులో ఎస్సీ, బీసీ, ఈబీసీ కేటగిరీలలో ముగ్గురు ఉన్నారని, ఒక విద్యార్థిని ఎంబిబిఎస్ చదువు కోసం కజకిస్తాన్‌కి వెళ్ళడానికి ఎంపిక కాగా, మరో ఇద్దరు అమెరికాకు చెందిన యూనివర్సిటీలకు ఎంపికయ్యారని జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ వివరించారు. ఈనెల 3వ తేదీ ఉదయం 11 గంటలకు ఈకార్యక్రమం నిర్వహించబడుతుందని, అర్హులైన విద్యార్థులకు సమాచారం అందజేయడం జరిగిందని సాంఘిక సంక్షేమశాఖ డిడి రాజ్యలక్ష్మి ప్రత్యేక కార్యదర్శికి వివరించారు.

నిబంధనలు అతిక్రమించారు

మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డికి నోటీసులు




అమర్‌నాథ్‌రెడ్డి పిఏకి నోటీసులు ఇస్తున్న పోలీసులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా జాతీయ, రాష్ట్ర రహదారులపై, మున్సిపల్, పంచాయతీ రోడ్లపై ప్రత్యేకంగా బహిరంగసభను నిర్వహించకూడదని నిర్దిష్ట షరతులకులోబడి అనుమతిని మంజూరు చేయడం జరిగింది. అయితే గురువారం మధ్యాహ్నం 1.30 నుండి 2.15 గంటల వరకు పలమనేరు టౌన్‌లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో టవర్ క్లాక్ ముందు, జాతీయ రహదారిపై మొత్తం రహదారిని సాధారణ ప్రజల రాకపోకలను అడ్డుకుంటూ, బహిరంగసభను నిర్వహించారు. ముందు ఇచ్చిన ప్రొసీడింగ్‌ల ప్రకారం ఇచ్చిన షరతులను ఉల్లంఘించినందుకుగాను తెలుగుదేశం పార్టీనేత అమరనాథ్ రెడ్డికి పలమనేరు పోలీసు వారు నోటీస్ జారీ చేయడం జరిగింది.

టిడిపి నుంచి వైసిపిలోకి వలసలు

ప్రజాశక్తి- నగరి: రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల మరియు సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్‌కె రోజా సమక్షంలో నగరి మున్సిపాలిటీ 23వవార్డు తెలుగు దేశంపార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ సలీం, అతని మద్దతుదారులు రఫీ, సాధిక్, ఈశ్వర, అన్వర్, మని, బిలాల్, నారాయణ, లక్ష్మీ, అహ్మద్ వీరితోపాటు 100 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరారు. వీరికి మంత్రి రోజా కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నగరి నియోజకవర్గ అభివద్ధికి మంత్రి చేస్తున్న కషిని చూసి తెలుగుదేశం పార్టీ నుంచి వైసిపిలో చేరినట్లు వారు తెలిపారు.




మంత్రి రోజాకు సత్కరిస్తున్న వైసిపి నాయకులు

రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విజయవాడ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్ష పథకం, రెవెన్యూ, వ్యవసాయ అనుబంధ శాఖలు, గహనిర్మాణ శాఖ, వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్‌లతో గురువారం వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లాకలెక్టర్ ఎం.హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ జగనన్నశాశ్వత భూహక్కు- భూరక్ష పథకం ద్వారా డ్రోన్‌సర్వే, గ్రౌండ్ వాలిడేషన్ పనులు వేగంగా జరగాలన్నారు. రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా పూర్తిచేయాలని అన్నారు. మొదటి, రెండవ దశలో జరుగుతున్న రీసర్వే ప్రగతిపై సమీక్షించారు. గ్రౌండ్ ట్రూతింగ్, డ్రోన్‌సర్వే, మ్యుటేషన్స్ తదితర అంశాలలో లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలన్నారు. రహదారుల ప్రాధాన్యతను గుర్తించాలని, భూసేకరణ వేగవంతానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రబీలో ఈక్రాప్ బుకింగ్ గడువులోగా పూర్తిచేయాలన్నారు. వైఎస్సార్ యంత్ర సేవాపథకం కింద గ్రౌండింగ్ వేగవంతం చేయాలన్నారు. ఈఏడాది అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించినందున రైతులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించి వాటి సాగును ప్రోత్సహించేలా రైతులకు సూచనలు, సలహాలు క్షేత్రస్థాయిలో అందివ్వాలని తెలిపారు. చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంచాలని, రోజువారీ ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక రోగాలను అరికట్టవచ్చు అన్నారు. జగనన్న పాలవెల్లువ పథకం అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, పాడిరైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, నాణ్యమైన పాలఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలకు అనుబంధంగా బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు, ఆటోమేటిక్ మిల్క్‌కలెక్షన్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్‌ల నిర్మాణపనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గహనిర్మాణాల పూర్తిపై అధికారుల ప్రత్యేకశ్రద్ధ పెట్టి స్టేజ్‌కన్వర్షన్ జరగాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, తదితర అంశాలపై కలెక్టర్‌లకు దిశానిర్దేశం చేశారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జెసి వెంకటేశ్వర్లు

రక్షణ రంగ సంస్థకు 9 ఎకరాలు కేటాయించాలి

సీసీఎల్‌ఏ కార్యదర్శి సాయి ప్రసాద్

భారతరక్షణ రంగ సంస్థకు గంగాధరనెల్లూరు సమీపంలో తొమ్మిది ఎకరాలు వెంటనే కేటాయించాలని సిసిఎల్‌ఏ కార్యదర్శి జి.సాయిప్రసాద్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం సీసీఎల్‌ఏ కమిషనర్, జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా జిల్లా నుండి జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సిసిఎల్‌ఏ కార్యదర్శి మాట్లాడుతూ భారతరత్న రంగసంస్థ (డిఆర్డిఓ)కు సంబంధించి కార్యాలయాలు గంగాధరనెల్లూరు సమీపంలో ఏర్పాటు చేయాలని భావించడం జరిగిందని అందుకోసం 9 ఎకరాల స్థలంలో భూమికి సంబంధించి అలినేషన్ కార్యక్రమం వెంటనే పూర్తిచేసి వారికి అప్పగించాలన్నారు. ఇప్పటికే ఆ స్థలం కోసం పరిశీలించడం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాలమేరకు వారికి కేటాయించడం జరుగుతుందని, భారత రక్షణ రంగ సంస్థ ఇప్పటికే పలు నిర్మాణాలు శ్రీరంగరాజపురం మండలంలో చేపట్టడం జరిగిందని ప్రభుత్వ ఆదేశాల మేరకు రానున్న కాలంలో వారి పరిపాలన పరమైన కార్యాలయాలు చిత్తూరుకు సమీపంలోని గంగాధరనెల్లూరుకు రానున్నాయని జాయింట్ కలెక్టర్ వివరించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌కు జాయింట్ కలెక్టర్‌తో పాటు సూపరింటెండెంట్ మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వేగంగా ఇళ్ల నిర్మాణం : కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక పరిధిలోని జగనన్న హౌసింగ్ లేఔట్లలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కమిషనర్ డాక్టర్ అరుణ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కమిషనర్ బండపల్లి 1,2 లేఅవుట్లను సందర్శించారు. లేఅవుట్‌లో వివిధ దశల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలపై వార్డు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. బిఎల్ స్టేజిలో ఉన్న నిర్మాణాలపై ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని, మార్చి 15వ తేదీ కల్లా నిర్మాణాలకు పూర్తిచేసేలా ప్రణాళిక వేసుకొని నిర్మాణపనులను చేపట్టాలన్నారు. వీలైనంతమంది మేస్త్రీలు, కూలీలను నియమించి పనులు వేగవంతం చేయాలన్నారు. అనంతరం లేఅవుట్‌లో జరుగుతున్న పలు ఇళ్ల నిర్మాణాలను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీఎంఎం గోపి, హౌసింగ్ ఏఈ శ్రీధర్, టీడీపీలో మురళీకష్ణ, వార్డు అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.



జగనన్న ఇంటి నిర్మాణాల లేఅవుట్లను పరిశీలిస్తున్న కమిషనర్

దళితవాడలకు శ్మశానవాటికలు తప్పనిసరి

నగిరి ఆర్డీవో సుజన



భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న నగిరి ఆర్డీవో సుజన

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రతి దళితవాడకు శ్మశానవాటికలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని నగిరి ఆర్డీవో సుజన అన్నారు. గురువారం మండలంలోని గాజంకి, ఎర్రమరాజుపల్లి, రౌతువానిగుంట దళితవాడల శ్మశాన వాటికలను ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితవాడలకు శ్మశానవాటికలు కల్పించడంపై ప్రత్యేక దష్టి సారించిందన్నారు. అన్నిరకాల మౌలిక వసతులతో కూడిన శ్మశానవాటికలు ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని పేర్కొన్నారు. శ్మశానవాటికల్లో తాగునీటి బోరు తప్పక ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం గాజంకి రోడ్డు నిర్మాణంపై స్పందనలో ఇచ్చిన వినతిపై స్పందించి రోడ్డును పరిశీలించి సమస్యను స్థానికులను విచారించి తెలుసుకున్నారు. అలాగే గాజంకి సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆర్కేవీబీపేట సచివాలయ పరిధిలోని అంబేద్కర్ భవననిర్మాణం, గురుకుల పాఠశాల నిర్మాణానికి స్థలాలను పరిశీలించారు. మండల తహసీల్దార్ అమర్నాథ్, ఎంపిడిఓ మోహన మురళీ, మండల సర్వేయర్ సురేష్, కార్యదర్శి లోకేష్ మనోజ్ఞి, వీఆర్వో మురళీ ఉన్నారు.

శుభ్రమైన రుచికర భోజనాన్ని వడ్డించండి

ప్రజాశక్తి- పెద్దపంజాణి: పాఠశాల విద్యార్థులకు శుభ్రతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కొల్లతూరు సర్పంచ్ ఎం.రవికుమార్ అన్నారు. గురువారం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వపాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనపథకాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యార్థులకు రోగనిరోధక శక్తి పెరగాలని విద్యార్థులందరూ పౌష్టికర ఆహారాన్ని తీసుకోవాలని ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా రోజువారి పిల్లలకు వడ్డించే మెనూలో మార్పు చేసిందన్నారు. అనంతరం భోజనాన్ని రుచి చూసి సంతప్తి వ్యక్తం చేశారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, సచివాలయ సిబ్బంది వాలంట్రీస్ కిషోర్, నాగరాజు, పాల్గొన్నారు.



భోజనాన్ని రుచిచూస్తున్న సర్పంచ్ రవికుమార్

నిత్యావసర సరుకులు పంపిణీ



ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని మారేపల్లి గ్రామంలో ఆనంద అచ్చారి కుటుంబాన్ని జనసేన ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న గురువారం పరామర్శించారు. ఈసందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి గ్రామీణ అభివద్ధి పట్ల శ్రద్ద చూపాలని, గ్రామీణ రోడ్ల వేయడంపై చొరవ చూపాలని కోరారు. దళితులకు నాయ్యం జరగలేదని అన్నారు. కష్టాలు ఎక్కడ ఉంటుందో జనసేన అక్కడుంటుందని తెలిపారు. ఆనంద అచ్చారి ఇటీవల ప్రమాదంలో గాయపడటంతో ఆయన్ను పరామర్శించి వారి కుటుంబానికి అవసరమైన నిత్యావసరాలు అందజేశారు. మండల అధ్యక్షులు పురుషోత్తం, ఉపాధ్యక్షులు సతీష్, ప్రధానకార్యదర్శి ముని, కోలార్ వెంకటేష్, యతీశ్వర్‌రెడ్డి, విజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సహకారం అవసరం

ప్రజాశక్తి- సోమల: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమఫలితాలు సాధించేందుకు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఎంత అవసరమని నంజంపేట జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుసుమాంబ అన్నారు. గురువారం పాఠశాలలో 10విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తల్లిదండ్రులు కూడా పూర్తిస్థాయిలో శ్రద్ధ వహించి విద్యార్థులను టీవీలకు, సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచి ఇంటివద్ద కూడా ప్రత్యేకంగా వారిని చదివే విధంగా చర్యలు తీసుకుంటే ఉత్తమ ఫలితాల సాధన కోసం తోడ్పాటు అందించిన వారు అవుతారని కోరారు.

నేడు సచివాలయ గృహసారధులకు శిక్షణ

సోమల: మండల కేంద్రంలోని సినిమా క్రాస్ వద్ద ఉన్న కోళ్లఫారంలో నేడు శుక్రవారం ఉదయం 10గంటలకు సచివాలయ గహసారధులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు మండల సచివాలయ గహ సారధుల కన్వీనర్ రాసెట్టి మధు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు జింక చలపతి, వైసీపీ రాష్ట్రకార్యదర్శి పెద్దిరెడ్డి హాజరవుతారని, శిక్షణా కార్యక్రమానికి మండలంలోని అన్ని పంచాయతీల సచివాలయ పరిధిలోని గహ సారధులు హాజరుకావాలని కోరారు.

నేడు మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

ప్రజాశక్తి- రొంపిచెర్ల: రాష్ట్ర అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 3వ తేదీ శుక్రవారం మండలంలోని గానుగచింత, మోటుమల్లెల, బోడిపాటివారిపల్లి గ్రామపంచాయతీలలో పర్యటిస్తారని మంత్రి పెద్దిరెడ్డి పీఏ మునితుకారం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు గానుగచింత, మధ్యాహ్నం 12 నుంచి 5 గంటల వరకు మోటుమల్లెల, సాయంత్రం 5 నుండి రాత్రి 7గంటల వరకు బోడిపాటివారిపల్లి గ్రామపంచాయతీలలో పర్యటిస్తారని తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

నేసనూరులో కోవిడ్ వ్యాక్సినేషన్



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : నేసనూరు గ్రామంలో గురువారం మహిళలకు కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీహెచ్‌వో మార్టిన్ లూథర్ మాట్లాడుతూ ప్రభుత్వమే కోవిడ్ వ్యాక్సినేషన్ కోసి ఉచితంగా చర్యలు తీసుకుంటోందని.. తప్పనిసరిగా అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత, ఏఎన్ఎం గాయత్రి, ఎంఎల్‌హెచ్‌పీ కీర్తి, మహిళా పోలీసు వాణి, అంగన్‌వాడీ కార్యకర్త ధనమ్మ, ఆశ కార్యకర్తలు తులసమ్మ, సులోచనమ్మ పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మండల పరిషత్ అధ్యక్షులు, రెండవ వైస్‌అధ్యక్షులు ఎన్నికలకు మండలంలోని ఎంపీటీసీలు తరలిరావాలని ప్రత్యేకాధికారి పురుషోత్తం, ఎంపీడీఓ రాధాకష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్, జిల్లా కలెక్టర్, ప్రత్యేకఅధికారి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సమావేశ భవనంలో ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందన్నారు. దీంతో మండలంలోని 17 ఎంపీటీసీ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

ఆలయ బోర్డు మెంబర్‌గా అజయ్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ : సురుటుపల్లి శ్రీ పళ్లికొండేశ్వరస్వామి దేవస్థానం నూతన పాలకమండలి బోర్డు మెంబర్‌గా బుచ్చినాయుడు కండ్రిగ మండలం కనమనంనబేడు గ్రామానికి చెందిన అజయ్‌కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు అజయ్ కుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

రాజ్యాంగబద్ధంగా న్యాయపోరాటం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రాజ్యాంగబద్ధంగా తమకు న్యాయం జరుగుతుందని ఉండవల్లి అనూష అన్నారు. మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తనపై పుత్తూరు పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం పుత్తూరు మేజిస్ట్రేట్ కోర్టులో ఆమె హాజరు కాగా విచారణ అనంతరం మేజిస్ట్రేట్ గోపాలకష్ణ ఏప్రిల్ 11వ తేదీకి వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఐటీడీపీ అధికార ప్రతినిధి ఉండవల్లి అనూష మాట్లాడుతూ తమ నాయకుడు లోకేష్‌పై మంత్రి రోజా వ్యక్తిగత దూషణలు చేస్తున్నందున తాను మంత్రి రోజాకు గతాన్ని గుర్తు తెచ్చుకోవాలని, సమాజంలో ఓ స్థాయిలో మనం ఉన్నప్పుడు తగిన విధంగా మాట్లాడాలని.. మనల్ని మన పిల్లలు అసహ్యించుకునే విధంగా ఉండరాదని అన్నారు. కోర్టులో కేసు ఉన్నందున తాను ఏమీ మాట్లాడనని న్యాయం కోసం న్యాయ పోరాటం చేస్తానని, రాజ్యాంగబద్ధంగా తనుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అనంతరం చిత్తూరు పార్లమెంట్ టీడీపీ బీసీసెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, పుత్తూరు పట్టణ ఉపాధ్యక్షులు ఏలుమలైరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు హరి, మోహిత్, పార్టీ నాయకులు కోర్టు సమీపంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం..!



ప్రజాశక్తి- రామకుప్పం: స్పర్శ కుష్టివ్యాధి వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిధిలోని విజలాపురం ప్రాథమిక ఆసుపత్రి డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జనవరి 30 తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు వారోత్సవాలు కొనసాగుతుందని అన్నారు. ఈసందర్భంగా విజలాపురంలోని జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. శరీరంపై స్పర్శలేని మచ్చలు, కళ్ళలో బలహీనత, చేతివేళ్లలో బలహీనత, శరీరంపై ఎరుపురంగుతో కూడిన మచ్చలు తదితర లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు చేసుకోవాలన్నారు. వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య పరీక్షలు అందచేసి మందులు పంపిణీ చేస్తామన్నారు. .

యాదమరి: యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని బుడితిరెడ్డిపల్లి గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు సిహెచ్ఓ లక్ష్మీనారాయణ, డిపిఎంఓలు మనీ, దయాలన్‌లు పిల్లలకు అవగాహన కల్పించారు. అలాగే వారిచే ప్రతిజ్ఞ చేయించారు.



బైరెడ్డిపల్లి: మండలంలోని చప్పిడిపల్లి నెల్లిపట్ల గ్రామంలో స్కూల్లో హెల్త్ ఎడ్యుకేటర్ పి.సావిత్రి ఆధ్వర్యంలో కుష్టివ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దాం అని అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సచివాలయ గృహసారధులే పార్టీకి పట్టుకొమ్మలు




ప్రజాశక్తి- పుంగనూరు: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న పథకాలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి పూర్తి అవగాహన కల్పించాలని రాష్ట్ర వైసీపీ కార్యదర్శి జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ పెద్దిరెడ్డి, మూడ చైర్మన్ ఎన్.వెంకట్‌రెడ్డి యాదవ్ అన్నారు. పుంగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో మండల జగనన్న సచివాలయాల గహసారధుల శిక్షణా తరగతులు గురువారం మండల కన్వీనర్ చంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీఅభివద్ధికి అందరూ కష్టపడి పని చేయాలన్నారు. ప్రతి 50 కుటుంబాలకు ఒక గహసారధిని నియమించడం జరిగిందని, వీరు తప్పనిసరిగా 50 కుటుంబాల ఓటర్లు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతిపక్షాలు కొంతమంది ఉత్తరకుమార ప్రకటనలు చేస్తున్నారని అట్టివారికి గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండేలాగా చూడాలన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో ఎన్నడూ జరిగిన అభివద్ధి ఈ మూడేళ్లలో జరిగిందని ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ ప్రతి ఇంటికి తెలియజేయవలసిన బాధ్యత మీపై ఉంటుందన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు జింక వెంకటాచలపతి, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నాగరాజురెడ్డి, ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ నాయకులు జయరామిరెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ కోటగడ్డ అమర్నాథ్‌రెడ్డి, పాల్గొన్నారు.

జాబ్ కార్డులు ఆధార్‌తో అనుసంధానం



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఉపాధి కూలీలకు సంబంధించి జాబ్‌కార్డు కలిగిన అందరికీ ఆధార్ అనుసంధానం ఫిబ్రవరి 10వ తేదీలోగా చేయాలని డ్వామా ఇన్‌చార్జి పీడీ గంగాభవాని పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక డీఆర్డీఏ సమావేశంలో ఏపిడి డాక్టర్ సుబ్రహ్మణ్యంతో కలిసి చిత్తూరు క్లస్టర్ పరిధిలోని మండలాల క్షేత్రస్థాయి సహాయకులు, సాంకేతిక సహాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, జూనియర్ ఇంజనీర్లు అదనపు కార్యక్రమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గంగాభవాని మాట్లాడుతూ ఫిబ్రవరి 10వతేదీ లోగా ప్రతి జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలని ఆదేశించారు. ప్రతిమండలంలో నిర్దేశించిన లేబర్ బడ్జెట్ ప్రకారంగా డిమాండ్ క్యాప్చర్ చేసి ఈ మాస్టర్, ఎన్ఎంఎంఎస్ యాప్‌లో సకాలంలో అప్లోడ్ చేయాలన్నారు. కనీసం రూ.257లు దినసరి కూలీ అయ్యేటట్లు చూడాలన్నారు. డిమాండ్‌కు తగిన సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ ఉండేటట్లు ఏపీవోలు చూడాలన్నారు. ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఆ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హార్టికల్చర్ ఫ్లోరికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్ మెయింటెన్స్‌ను ప్రతినెలా 5వతేదీ లోపల సర్వైవర్ క్యాప్షన్ చేసి చెల్లింపులు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది అందరు ప్రతిరోజూ ఉదయం 7గంటల కల్లా ఫీల్డ్ విజిట్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో పెనుమూరు, గంగాధర్ నెల్లూరు, పాలసముద్రం, తవణంపల్లి, చిత్తూరు, గుడిపాల, యాదమరి మండలాలకు సంబంధించిన క్షేత్రసాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఆదరించండి



ప్రజాశక్తి- వికోట: ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని ప్రతిగడపకు అభివద్ధి సంక్షేమఫలాలు అందించడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామని పలమనేరు శాసనసభ్యులు వెంకటేగౌడ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ముదరందొడ్డి పంచాయతీ పరిధిలో గల మద్దిమకులపల్లి సచివాలయపరిధిలో గల వీజీతోపు, మద్యమాకలపల్లి, చింతకాయల బండ తదితర గ్రామాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులుతో కలిసి వారు పర్యటించారు. ప్రతిగడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు అమలు జరుగుతున్న తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన ప్రజల నుండి అందిన ప్రతి సమస్యను సత్వరం సత్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీలు తమీం ఖాన్, లక్ష్మణ్‌రెడ్డి, రాష్ట్ర వైసిపి ప్రధానకార్యదర్శి పిఎన్.నాగరాజు, జిల్లా పరిషత్ సలహా మండలి సభ్యులు గౌస్, సర్పంచ్ దామోదర్, ఎంపీడీవో బాలాజీ పాల్గొన్నారు.

మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు తగదు



ప్రజాశక్తి-విజయపురం: మంత్రి ఆర్కే రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ నాయకుడు వాసు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడంతో వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యకం చేశారు. మహిళా మంత్రిని అసభ్య పదజాలంతో దూషించిన టీడీపీ నాయకుడు వాసును అరెస్టు చేయాలని.. లేకుంటే వదిలిపెట్టమని, చేసిన తప్పు అతను తెలుసుకోవాలని గురువారం సాయంత్రం వాసు ఇంటి ముందు బైఠాయించారు. సామాజిక మాధ్యమాల ద్వారా మంత్రి ఆర్కే రోజాను ఆమె కుటుంబ సభ్యులను ఉద్దేశించి నోటికొచ్చినట్లు వాగడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అనునిత్యం ప్రజల కోసం పాటు పడుతున్న ఆమెను విమర్శించే అర్హత ఎవరికీ లేదన్నారు. ప్రతి కుటుంబానికి ఒక తల్లిగా.. అక్కగా.. చెల్లిగా.. ఆడపడుచుగా ఉంటూ ప్రతి ఒక్కరికీ సాయం చేస్తున్నారని గుర్తుచేశారు. ప్రతి బుధవారం పుత్తూరు, నగరి పట్టణాల్లోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు ఉచితంగా పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు లేని ఒక బాలికను దత్తత తీసుకొని మెడిసిన్ చదివిస్తూ మానవీయత చాటుకుంటున్నారన్నారు. అలాంటి మంచి వ్యక్తిని ఉద్దేశించి రాజకీయ దురుద్దేశంతో తప్పుడు మాటలు మాట్లేడితే సహించే ప్రశక్తే లేదన్నారు. జంబాడలో అభివృద్ధి కనిపించలేదు అని వాసు అంటున్నాడని.. అతనికి పచ్చకామెర్లు వచ్చి కళ్లుమూసుకు పోయినట్లుందన్నారు. జంబాడలోని నాలుగు వీధుల్లో సిమెంటు రోడ్లు వేశారని, అన్ని వీధుల్లో ఎల్ఈడీ లైట్లు వేశారని, నాడు-నేడు కింద సుమారు రూ.75 లక్షల వ్యయంతో నూతనంగా పాఠశాల భవనం నిర్మించారని, తాగునీటి కోసం మూడు బోర్లు వేయడం జరిగిందని, ప్రాథమిక పాఠశాల ఆవరణలో సుమారు రూ.15 లక్షల వ్యయంతో ప్రహరీ నిర్మించారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపినాధ్, ఎంపీటీసీ రాజ్‌గోపాల్, శివరాజు, శేఖర్‌రాజు, సర్పంచ్ కుమార్, కుప్పయ్య, భాస్కర్, ప్రసన్న, రాజాదాస్, రత్నం, హరికష్ణ, జిల్, సుబ్బుయాదవ్, రామ్‌రాజ్, నాగరాజు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం కోసమే అభివృద్ధి పథకాలు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి పథకాలు చేపడుతున్నారని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. గురువారం వడమాలపేట మండలం ఎస్‌బీఆర్‌పురం సచివాలయం పరిధిలో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం అభివద్ధి పథకాలు అమలుచేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వంలో కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జ్యోతిలక్ష్మి, మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధికే ఓటు వేయండి

ప్రజాశక్తి-కోట: రానున్న ఎన్నికల్లో అభివృద్ధికే ఓటు వేయాలని గూడూరు టీడీపీ మాజీ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం కోట మండలంలోని గూడలి పంచాయతీ చంద్రశేఖరపురం గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నాయకులు షేక్.మస్తాన్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. మొట్టమొదటగా మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌ను పూలమాలలతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఏ ప్రభుత్వం అభివద్ధి చేసిందో తెలుసుకుని ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. వైసీపీ ప్రభుత్వం వల్ల ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో ప్రత్యక్షంగా గ్రామస్థులకు ఇంటింటికి వెళ్లి వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు మద్దాలి సర్వోత్తమరెడ్డి, టీడీపీ నాయకులు,మాజీ మండల ఉపాధ్యక్షులు కోకర్ల.మధు యాదవ్,ఎంపిటిసి దారా.సురేష్,తీగల. సురేష్,తిరుమూరు. మురళి,కోటారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా వాహనాలు నడపొద్దు




ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు కారకులు కావద్దని శ్రీకాళహస్తి డీఎస్పీ విశ్వనాథ్ సూచించారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని స్థానిక ఆర్టీసీ గ్యారేజ్ ఆవరణలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్పీ విశ్వనాథ్ హాజరయ్యారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి డ్రైవరు మంచి ఆహారం, విశ్రాంతి తీసుకుని డ్యూటీకి రావాలని తెలిపారు. రద్దీగా ఉన్న సమయాల్లో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, వాహనాలను అధిగమించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డీఎం రాజ్యవర్ధన్ రెడ్డి, టూటౌన్ ఎస్ఐ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణాధ్యక్షుడిగా రమేష్



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా గరికపాటి రమేష్ బాబు నియమితులయ్యారు. ఆ మేరకు తిరుపతి పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. తనకు పదవి రావడానికి కషి చేసిన బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ కు కతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు కషి చేస్తానని తెలిపారు.

యానాదుల సంక్షేమ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఆరేటమ్మ గిరిజన కాలనీలో ఏపీ యానాదుల సంఘం సంక్షేమ నూతన క్యాలెండర్‌ను యానాదుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెంచయ్య ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, రాజ్యాధికారం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఏపీ యానాదుల సంక్షేమ సంఘం ఛైర్మన్, ఏపీ యానాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మేకల చెంచయ్య, అర్జునయ్య , భాస్కరయ్య, మంగయ్య, రోశయ్య,. మహేష్ , రాములమ్మ, లక్ష్మమ్మ, ముత్తమ్మ , కస్తూరి , గౌరీ , అమ్ములు, బుజ్జి, కవిత పాల్గొన్నారు.

కళాశాల ఎదుట విద్యార్థుల నిరసన

పుత్తూరు టౌన్: బడ్జెట్‌లో విద్యా రంగాన్ని విస్మరించారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్, కార్యదర్శి బండి చలపతి తెలిపారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ కళాశాల ఎదుట విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా విద్యారంగాన్ని విస్మరించిందని.. పార్లమెంటు ఎన్నికలను దష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన ఎన్నికల బడ్జెట్ తప్ప.. విద్యార్థులకు బడ్జెట్ తో ప్రయోజనం ఏమీలేదని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్, గోపి, ఏఐఎస్ఎఫ్ పుత్తూరు అధ్యక్షులు బాబి, కార్యదర్శి తేజ, నాయకులు గౌతమ్, శ్రీధర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

చెరకు తోట దగ్ధం



ప్రజాశక్తి-రొంపిచెర్ల: చెరుకుతోట దగ్ధమవ్వడంతో సుమారు రూ.1.20లక్షలు నష్టం వాటిల్లిన సంఘటన మండలంలోని పెద్దగొట్టిగల్లు గ్రామపంచాయతీలు గురువారం జరిగింది. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మేకలవారిపల్లెకు చెందిన రైతు ప్రభాకర్ రెడ్డి గ్రామానికి సమీపంలోని రెడ్డిచెరువు కింద ఎకరా పొలంలో చెరుకుపంట సాగు చేశారు. అయితే గురువారం మధ్యాహ్నం 2 గంటలకు గుర్తుతెలియని వ్యక్తులు చెరుకు తోటకు నిప్పుపెట్టారని తెలిపారు. చుట్టుపక్కల ఉన్న రైతులు వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారని అయినా చెరుకు తోట పూర్తిగా కాలిపోయిందని చెప్పారు. పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరిగిందని రైతు తెలిపారు. ఈఅగ్ని ప్రమాదంలో సుమారు రూ.1.20 లక్షల నష్టం జరిగిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు కోరారు.

అవమానం భరించలేక వ్యక్తి ఆత్మహత్యాయత్నం


ప్రజాశక్తి- వెదురుకుప్పం: పోలీసులు ఇంట్లో సోదాలు జరపడంతో అవమానంగా భావించి ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువాం మండలలో చోటుచేసుకుంది. మండలంలోని గురువారం కాలనీకి చెందిన వెంకటేష్ (32) ఇంట్లో సారా ఉందని ఎక్సైజ్ పోలీసులు సోదాలు నిర్వహించారు. దీంతో అవమానంగా భావించిన వెంకటేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడాడు. గమనించిన స్థానికులు వెంటనే పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతి రుయాకు తరలించారు.

ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతా..!



ప్రజాశక్తి-యాదమరి: ప్రజా సమస్యలు ప్రతి ఒక్కటి పరిష్కరిస్తానని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పేర్కొన్నారు. గురువారం కష్ణంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వేపనపల్లి నడిమూరుమిట్టిన్లు, వేపనపల్లి గ్రామాల్లో పర్యటించారు. వేపనపల్లి గ్రామంలో గడప గడప వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి కుటుంబానికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని విచారించారు. నడిమూరు మిట్టిండ్లు గ్రామంలో దారి సౌకర్యం కావాలని.. అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఎమ్మెల్యే దష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి దారి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎర్ర చేను గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగు పర్చాలని ప్రజలు ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. వేపనపల్లి హరిజనవాడలో అర్హులైన వారికి పక్కా ఇళ్ల మంజూరు చేయాలని కోరారు. సచివాలయ సిబ్బంది ప్రతిఒక్కరూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వాటి అమలును వాలంటీర్లు సచివాలయ సిబ్బంది సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బి ధనుంజయ రెడ్డి, యాదమరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సురేష్ బాబు, ఉపాధ్యక్షులు హరి నారాయణ రెడ్డి, రవీంద్ర, తహశీల్దారు చిట్టి బాబు, ఎంపీడీవో శివరాజ్, ఎస్ఐ సుమన్, ఏపీఎం కల్పలత రెడ్డి, హౌసింగ్ ఏ రవి, పంచాయతీరాజ్ జయచంద్రారెడ్డి, ఏపీవో కవిత, ఎంఈవో రుక్మిణి, ఉఏఈ నవీన్, మాజీ జెడ్పీటీసీ మనోహర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మనోహర్ రెడ్డి, వైసీపీ యువత అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, వైసీపీ సేవాదళ్ అధ్యక్షులు సురేష్, సర్పంచి సుబ్బారెడ్డి, , పలువురు సర్పంచులు, ఎంపిటీసీలు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డాడీస్ యాప్‌ను వినియోగించుకోండి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : డాడీస్ యాప్ ను వినియోగించుకోవాలని పాలకమండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పట్టణంలో డాడీస్ రోడ్ యాప్ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. వాహనాల పరిరక్షణకు డాడీస్ యాప్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ యాప్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడంతో సంబంధిత వాహన దారునికి ఫోన్ ద్వారా సమాచారం అందుతుందని, తద్వారా వాహనదారుడు తన వాహనాలను రక్షించుకోవచ్చు అని తెలియజేశారు. డీఎస్పీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలంతా జగన్ వెంటే..!



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్రంలోని ముస్లింలంతా సీఎం జగన్ వెంటే ఉన్నారని జిల్లా ఒక వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ ఛైర్మన్ షేక్ సిరాజ్ బాషా తెలిపారు. ముస్లిం మైనార్టీల ఆత్మీయ సదస్సు విజయవాడలోని ఓ ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని మైనారిటీ ముస్లిం ఛైర్మన్లు పాల్గొన్నారు. 'హర్ దిల్ మే వైయస్సార్.. హమ్ సబ్ జగన్ కే సాత్' అనే నినాదంతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణారెడ్డి , రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి అంజద్ బాషా హాజరయ్యారు. వారితో పాటు సిరాజ్ బాషా కూడా పాల్గొన్నారు.